## క్లుప్తంగా

### వేతనాల విడుదలపై హర్షం



మహబూబాబాద్: రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 12నెలల వేతనాలు విడుదల చేస్తూ ప్రభుత్వం జీఓను జారీ చేసింది. దీంతో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడబ్ల్యూ సీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సోమేశ్వర్, సీఆర్టీయూ టీఎస్ నాయకులు బాలాజీ, శ్రీను, విజయ్‌కుమార్, భద్రాజీ, భరత్, భీముడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకలు



కేసముద్రం: మండలంలోని కోమటిపల్లి గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు మహిళలు బిందెలతో తీసుకువచ్చిన జలాలతో బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహాలను అభిషేకాలు జరిపారు. అనంతరం విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కురవి: మండల కేంద్రంలో రూ.10లక్షల సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, నాయకులు నాగన్న, క్రిష్ణమూర్తి, వీరభద్రం, వార్డుసభ్యులు నర్సింహరావు, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

### ఆలయ వార్షికోత్సవం



మరిపెడ రూరల్: మండలంలోని మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలోని తోప్ల తండాలో గ్రామదేవత అయిన ముత్యాలమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవాన్ని సర్పంచ్ తేజావత్ జగిలాలు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశాడు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ రాములునాయక్, గుగులోతు భరత్‌కుమార్, కొంపెల్లి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, పాల్గొన్నారు.

### డబ్బులు ఇవ్వకుండా ఉత్సవాల నిర్వహణ ఎలా?




సభలో మాట్లాడుతున్న సర్పంచ్ కోటమ్మ

బయ్యారం: డబ్బులు ఇవ్వకుండా దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు తమను బాధ్యులను చేస్తే ఎలా అని పలువురు సర్పంచులు మండల పరిషత్ సమావేశంలో ప్రశ్నించారు. ఎంపీపీ మౌనిక అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ బిందు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ ధనసరి కోటమ్మ మాట్లాడుతూ.. డబ్బులు లేకుండా కార్యక్రమాలు ఎలా చేయాలి అని ప్రశ్నించారు. దీంతో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన కార్యక్రమాలకు అధికారులే చూసుకుంటారని, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి జనసమీకరణ చేస్తే సరిపోతుందన్నారు. సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు పోలబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మండలంలో డీఎంఎఫ్‌టీ పథకంలో నిర్మిస్తున్న రోడ్లకు సంబంధించి సర్పంచులకు సంబంధం లేకుండానే తీర్మానాలు తీసుకున్నారని పంచాయతీల్లో సర్పంచులే పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్‌ను కోరారు. సమావేశంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గణేష్ తో పాటు పలుశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పోషకాహార కిట్లు వచ్చేశాయ్..

- జిల్లాకు చేరిన 820 న్యూట్రిషన్ కిట్లు
- పీహెచ్‌సీలకు పంపిణీ చేసిన వైద్యాధికారులు

నెహ్రూసెంటర్: పోషకాహార లోపాన్ని అధిగమిస్తూ, గర్భిణిల్లో రక్తహీనతను తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందించేందుకు సిద్ధం చేసింది. పోషకాహార కిట్లు జిల్లాకు చేరగా జిల్లాలో 820కిట్లను ప్రభుత్వం సరఫరా చేసింది. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవమయ్యే వరకు రెండు విడతల్లో ఈ కిట్లను అందజేయనున్నారు. జిల్లాకు చేరిన న్యూట్రిషన్ కిట్లను మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి 457, గూడూరు 166, డోర్నకల్ 197 కిట్లను పంపిణీ చేశారు. జూన్ 14వ తేదీ నుంచి గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

**రక్తహీనత కలిగిన గర్భిణులకు..**

రక్తహీనత, పోషకాహార లోపాలు కలిగిన గర్భిణులకు పోషకాహార కిట్లను అందించనున్నారు. ఇందులో 13 నుంచి 24 వారాల గర్భం దాల్చిన మహిళలకు వివిధ రకాల పోషకాలు కలిగిన బుట్టను మొదటి విడతగా అందజేస్తారు. 25నుంచి 32 వారాల గర్భం కలిగిన మహిళలకు రెండో విడతగా పోషకాహార కిట్లను అందించనున్నారు. ప్రతి గర్భిణికి 12వారాల వరకు మొదటిసారి, 13నుంచి 24వారాల వరకు రెండోసారి, 25 నుంచి 32 వారాల వరకు మూడోసారి, 32 వారాల నుంచి ప్రసవం అయ్యే వరకు ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి వైద్యులు తగు సూచనలు చేస్తారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం, బరువు కలిగి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కిట్లను పంపిణీ చేస్తుందని వైద్యాధికారులు తెలియజేస్తున్నారు.



పోషకాహార కిట్

| | |
|---|---|
| మదర్ హార్లిక్స్ (500 గ్రాములు) | 2 |
| ఖర్జూర ప్యాకెట్లు (500 గ్రాములు) | 2 |
| విజయ నెయ్యి(450 మి.లీ ప్యాకెట్) | 1 |
| ఐరన్ సిరప్ (200 ఎంఎల్) | 3 |
| ఆల్బెండజోల్ మాత్ర | 1 |
| కప్పు | 1 |
| ప్లాస్టిక్ బాస్కెట్ | 1 |

**సద్వినియోగం చేసుకోవాలి**



మహిళలకు అందించనున్న న్యూట్రిషన్ కిట్లు జిల్లాకు చేరాయి. వాటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాకు 820 కిట్లు వచ్చాయి. ప్రభుత్వ ఆసుపత్రి, పీహెచ్‌సీలలో గర్భిణులకు అందించేందుకు సిద్ధం చేశాం. కిట్ల ద్వారా పుట్టబోయే శిశువుకు మంచి ఆరోగ్యం, బరువు పెరగడంతోపాటు సుఖప్రసవాలు జరుగుతాయి. గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలి.

– హరీశ్‌రాజ్, డీఎంహెచ్‌ఓ

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ ఆవరణలో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.23లక్షలతో కొనుగోలు చేసిన డీసీల్టింగ్ మిషన్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానుకోట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ టి.ప్రసన్నరాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు బి.అజయ్‌సారథిరెడ్డి, వెన్నం లక్ష్మారెడ్డి, చిట్యాల జనార్దన్, సీనియర్ నాయకుడు మార్నేని వెంకన్న, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ (బాలుర) కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇమాముద్దీన్ మంగళవారం తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ అన్ని మైనార్టీ వర్గాలకు అడ్మిషన్లు కల్పిస్తున్నామని జూన్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను కళాశాలలో సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు మానుకోట జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్ రోడ్డు హీరో షోరూం సమీపంలో మైనార్టీ జూనియర్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నర్సింహులపేట: పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఏ నాయకుడు ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టాడని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బక్కతండా, బాసుతండా, దాసుతండా, లక్ష్మాతండా, జయపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్లు, అదనపు గదులు, కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సమావేశాల్లో సర్పంచ్‌లు మంక్షి, యాకయ్య, సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, శంకర్, దేవేందర్, సురేష్, సత్తిరెడ్డి, శ్రీనువాసు, నర్సింహరెడ్డి, రామ్మూర్తి, లింగారెడ్డి, డీఈ నర్సింగ్‌నాయక్, ఏఈ పాండు, ఎంపీఓ సోమ్‌లాల్, డీటీ సంజీవ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# శిశువు మృతిపై వైద్యాధికారుల విచారణ



విచారణ జరుపుతున్న వైద్యాధికారులు



శిశువు మృతదేహం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని తూర్పు తండా గ్రామంలో పోలియో ఇంజక్షన్ వికటించి మగశిశువు మృతిచెందాడని ఆరోపణలు వచ్చిన విషయంపై వైద్యాధికారులు మంగళవారం విచారణ జరిపారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పు తండాకు చెందిన ఆంగోత్ శ్రీను, మీరా దంపతుల రెండో కుమారుడుకి (నెల ఇరవై రోజులు) శనివారం ఆశ కార్యకర్త ఆకాంక్ష ఇంటికి వెళ్లి పోలియో ఇంజక్షన్ ఇచ్చారు. సోమవారం ఆ శిశువుకు జ్వరం వచ్చి అదే రోజు రాత్రి మృతిచెందాడు. పోలియో ఇంజక్షన్ వికటించటంతోనే శిశువు మృతిచెందాడని తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రాజ్కుమార్, మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ పమ్మి నాగబ్రహ్మచారి, హెల్త్ విజిటర్ పద్మ తదితరులు ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్త ఆకాంక్షను వెంట పెట్టుకుని తూర్పు తండాకు వెళ్లి విచారణ జరిపారు. ఇంజక్షన్ వికటించటం వల్ల శిశువు మృతిచెందలేదని, ఇంజక్షన్ వేసిన కొంత సమయం తర్వాత పిల్లలకు జ్వరం వస్తుందన్నారు. జ్వరం రాగానే వారు స్నానం పోయటం చేసినట్లు గుర్తించామన్నారు. అదేవిధంగా జ్వరం పెరిగి ఎక్కిళ్లు వచ్చి శ్వాస ఆడక, ఇబ్బందిపడి శిశువు మృతి చెందినట్లు నిర్ధారించామని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నెహ్రూసెంటర్/మరిపెడ: ఎస్సీ వర్గకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓసీ క్లబ్‌లో ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల సమావేశం మంగళవారం ఎంఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మంద కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 4వ తేదీన హనుమకొండలో ఉమ్మడి జిల్లా సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎల్లయ్య, భిక్షపతి, శ్రీను, రవి, సోమయ్య, రమేష్, వినోద్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న మంద కుమార్

# సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నెహ్రూసెంటర్: జెండా ఆవిష్కరిస్తున్న నాగన్న



కేసముద్రంలో..

నెహ్రూసెంటర్: దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో సంఘం జెండాను నాగన్న మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, వాసం దుర్గారావు, గట్టయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్‌లో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంఘం మండల కార్యదర్శి జల్లె జయరాజ్, రవికుమార్, ప్రశాంత్, రమేష్, రాము, సామ్యూల్, జయమ్మ పాల్గొన్నారు.

# కనుల పండువగా కల్యాణ మహోత్సవం

కురవి: వేములవాడ శ్రీరాజరాజేశ్వరి ఆలయానికి దత్తగా ఉన్న సీరోలు మండల కేంద్రంలోని శ్రీ శివాలయ, శ్రీవెంకటేశ్వరస్వామి 26వ వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా, మంగళవారం స్వామివారి కల్యాణాన్ని వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణమహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉదయం 8.05 గంటలకు శ్రీశివ పార్వతుల కల్యాణం, మధ్యాహ్నం 11.45 గంటలకు శ్రీనివాస కల్యాణ ధాన్యమందిరంలో శ్రీఅలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శ్యామల మోహన్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వి.వెంకట్‌రెడ్డి, ఆలయ ట్రస్టు చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి దంపతులు, సర్పంచ్ శ్యామల రంగమ్మ, ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రావు, వేములవాడ ఆలయ అధికారులు పాల్గొన్నారు. కాగా ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.89,400ల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కవిత తెలిపారు.



మంగళసూత్రాన్ని చూపుతున్న పండితులు

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్: జూన్ 2నుంచి 22వరకు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉత్సవాలపై నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. పండుగ తలపించే విధంగా ఉత్సవాలను నిర్వహించాలన్నారు.

కురవి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబురాలను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ గుగులోత్ పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ముండ్ల రమేష్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఫీ, ఎంపీఓ రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

డోర్నకల్: తెలంగాణ రాష్ట్ర అవరతణ దశాబ్ది ఉత్సవాలు పండుగలా నిర్వహించాలని ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్ అన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ పాడిశెట్టి కమలరామనాథం, తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీఓ అపర్ణ, ఏఓ మురళిమోహన్, ఎంపీఓ మున్వర్‌బేగ్, పీహెచ్‌సీ కనకదుర్గ, సీడీపీఓ ఎల్లమ్మ, సర్పంచ్ పాల్గొన్నారు.

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పండగలా నిర్వహించుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఇట్టి శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎంపీడీఓ సింగారపు కుమార్, ఎంపీఓ గౌస్, ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



కురవి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి

పెద్దవంగర: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకుందామని, అందరూ తోడ్పాటు అందించాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఏపీఎం నరేంద్ర కుమార్, సర్పంచ్‌లు, వెనుకదాసుల లక్ష్మీ, మంజుల, రాజేందర్, పటేల్ నాయక్, భీమా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొత్తగూడ: తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎంపీడీఓ భారతి సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు సమావేశంలో తహసీల్దార్ చందా నరేష్, ఏఓ ఉదయ్ పాల్గొన్నారు.



పెద్దవంగర: మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశ్వరి

చిన్నగూడూరు: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వజ్రోత్సవాలపై ఎంపీపీ వల్లూరి పద్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. 21రోజుల పాటు నిర్వహించే వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, నాయకుడు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మరిపెడ: దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర అన్నారు. మరిపెడలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జూన్ 2నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అతిమాముల రాజు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**ఖర్చుల వివరాలు చూపడంలేదంటూ ఫిర్యాదు**

కేసముద్రం: ఇటీవల కేసముద్రంవిలేజ్‌లో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన ఖర్చుల వివరాలను బొడ్రాయి కమిటీ సభ్యులు చూపడంలేదంటూ ఆరోపిస్తూ, గ్రామానికి చెందిన తుంపిళ్ల వెంకన్న, ఆర్.వెంకన్న, కముటం స్వామి, కముటం శ్రీధర్, సట్ల నర్సయ్య, కొలిపాక బాబుతోపాటు పలువురు మంగళవారం కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

**జయప్రదం చేయండి**

బయ్యారం: జూన్ 2నుంచి 12వరకు ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలని పార్టీ సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మంగళవారం పిలుపునిచ్చారు. దీక్షా దివస్‌లో భాగంగా నిర్వహించే ఆందోళనను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భద్రయ్య, రమేష్, శ్రీను, అర్జున్, ప్రభాకర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

గార్ల: వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, వేతనాలు పెంచాలని సీపీఎం మండల నాయకులు ఎం.గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వీఓఏల సమ్మెకు మద్దతు తెలిపారు. వీఓఏలు వినోద, రమ, వీరలక్ష్మి, సురేష్, సునీత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**కేసీఆర్ కిట్ అందజేత**

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ప్రజా వైద్యశాలలో దాట్ల గ్రామానికి చెందిన కాసర్ల సంజనకు వైద్యులు సుఖ ప్రసవం చేశారు. ఆమెకు మంగళవారం కేసీఆర్ కిట్ అందజేసినట్లు వైద్యురాలు చైతన్య తెలిపారు.

**నాణ్యమైన ఐస్‌క్రీంలు విక్రయించాలి**

గూడూరు: వేసవి కాలంలో చిన్నారులకు నాణ్యత గల ఐస్‌క్రీంలు విక్రయించాలని తహసీల్దార్ అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ స్క్రీం విక్రయ షాపును మంగళవారం ఆయన తనిఖీ చేశారు. నాణ్యత లోపించిన ఐస్‌క్రీంలు విక్రయిస్తున్నారనే సమాచారంతో తనిఖీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

**పేదలకు చేయూతనందించాలి**



మహబూబాబాద్: ప్రతి ఒక్కరూ పేదలకు చేయూత నందించాలని మున్సిపల్ పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ కేంద్రాల నుంచి సేకరించిన పాత దుస్తులను నిరాశ్రయులకు అందజేశారు.

**చైర్మన్‌పై ఆరోపణలు అవాస్తవం**

తొర్రూరు: మిల్లర్లతో కుమ్మక్కై మంత్రి అండతో పీఏసీఎస్ చైర్మన్ అక్రమంగా ఆర్జిస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తమని మండల సర్పంచులు అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను నిరసిస్తూ మంగళవారం డివిజన్ కేంద్రంలో సర్పంచులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు లేవని, కేంద్రానికి తీసుకువచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తున్నామన్నారు. క్యాక్రమంలో సర్పంచులు తమ్మడపల్లి సంపత్, జూరెడ్డి రవీందర్‌రెడ్డి, వేల్పుల అంజలి, నాయకులు నలుగురి రామలింగం, మునిగేటి యాకయ్య, ఐలయ్య, పుల్లారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

**20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత**

పెద్దవంగర: అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న వాహనాన్ని మంగళవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా, జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ వినోద్ పెద్దవంగర మండలంలోని పలు గ్రామాల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించాడు. తెల్లవారు జామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అశోక్ లేలాండ్ వాహనంలో హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుపడ్డాడు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ.30వేల విలువ చేసే 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. నిందితుడి నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు**

డోర్నకల్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన చిలుకోడు గొల్లచెర్ల క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలావున్నాయి. చిలుక్కోయలపాడు గ్రామానికి చెందిన పి.వెంకన్న పిల్లలతో ద్విచక్రవాహనంపై డోర్నకల్ వెళ్తున్నాడు. గొల్లచెర్ల క్రాస్‌రోడ్డు వద్ద కుక్కలు అడ్డురావడంతో ద్విచక్రవాహనం పడిపోయింది. ఈ ఘటనలో వెంకన్న తల, కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రుడిని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

**కంటి అద్దాల పంపిణీ**



గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురంలోని కంటివెలుగు కేంద్రంలో మంగళవారం 186 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 36మందికి కళ్లజోళ్లను సీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అందజేశారు. తొలుత చిన్నకిష్టాపురంలో కంటివెలుగు కేంద్రాన్ని సర్పంచ్ గంగావత్ రుక్మిణి ప్రారంభించారు.

**కుటీర పరిశ్రమలతో ఆర్థిక చేయూత**

నర్సింహులపేట : కుటీర పరిశ్రమలతో మహిళలు ఆర్థిక చేయూత పొందవచ్చని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుంటి కిషన్ అన్నారు. ఈ మేరకు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం 12వ వార్డు పరిధిలో కౌన్సిలర్ ఎండి.పాషా అధ్యక్షతన మైనార్టీ, ఇతర మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో కరుణ, శ్రీకాంత్, ఎండి.గౌస్‌బేగం, కోట డేవిడ్, లక్ష్మీనారాయణ, లక్ష్మి ఉన్నారు.

## 'ప్రజాగర్జన'ను విజయవంతం చేయాలి



కేసముద్రం: కొత్తగూడెంలో జూన్ 4న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన సభ వాల్‌పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అశోక్‌స్టాలిన్ పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4న కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజాగర్జనను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజాగర్జన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుమార్, నవీన్, వెంకన్న, మల్లికార్జున్, రమేష్, అనిల్ పాల్గొన్నారు.